పబ్లిక్‌గార్డెన్ వద్ద శంఖం ఫౌంటేన్ ప్రారంభం

శంఖం ఫౌంటేన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ జంక్షన్‌లో శంఖం ఫౌంటేన్‌ను ప్రారంభించారు. మంగళవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కలెక్టర్‌లు ప్రావీణ్య, సత్యశారదా, మున్సిపల్ కమిషనర్ తానాజీ వాకడే ఉన్నారు.

గణేశ్ ఊరేగింపులో గొడవ.. 12 మందిపై కేసు

శాయంపేట, సెప్టెంబర్ 17 : మండలంలోని ప్రగతిసింగారంలో గణేశ్ నిమజ్జన ఊరేగింపులో గొడవ జరగ్గా పోలీసులు 12మందిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని వినాయక విగ్రహాన్ని సోమవారం రాత్రి చలివాగు బ్రిడ్జి వద్ద నిమజ్జనం చేసేందుకు డప్పుచప్పుళ్ల నడుమ ట్రాక్టర్‌లో ఊరేగింపుగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌కు ఏర్పాటు చేసిన సౌండ్ బాక్స్‌లో పాట పెట్టే క్రమంలో గొడవ జరిగింది. ఇరువర్గాల నడుమ గొడవ పెరిగి తోపులాట జరిగి ఒకరి చేయి విరిగింది. పోలీసులు వెంటనే గొడవ పడుతున్న వారందరినీ అక్కడి నుంచి పంపేశారు. పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ రంజిత్‌రావు, ఎస్సైప్రమోద్ ప్రత్యేక బలగాలను రప్పించి గొడవలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. మంగళవారం గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోతు రమణారెడ్డి, మునుకుంట్ల ఉమేశ్, మునుకుంట్ల రవి, మదాసి సతీష్, నాగరాజు, మసికే లక్ష్మిపతి, బోనేపల్లి రఘుపతి రెడ్డి, వైద్యాల వెంకటరెడ్డి, కూరాకుల రాజు, చింతం రాజు, మోరే రాజయ్య, మోరె శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ శాయంపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

మంత్రిని కలిసిన టీజీవోలు

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీజీవోలు

హనుమకొండ, సెప్టెంబర్ 17: హనుమకొండ కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల పాత్రను మంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తమ పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కోల రాజేశ్ కుమార్, అన్వర్ హుస్సేన్, రవిప్రసాద్ ఉన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమీక్ష సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టీపీసీసీ నాయకుడు ఈవీ శ్రీనివాస్‌రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు.

గణనాథుడి లడ్డూ ఐదేళ్లుగా వారిదే..

గణనాథుడి లడ్డూతో కార్పొరేటర్ లక్ష్మికుమారి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: గ్రేటర్ 8వ డివిజన్ కుమార్‌పల్లిలోని సుభాష్ యూత్ గజానన మండలి ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డు వేలం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మీకుమారి-సాంబయ్య దంపతులు రూ.80,001కు పాడి దక్కించుకున్నారు. ఐదేళ్లుగా ఇక్కడి గణనాథుడి లడ్డూ దక్కించుకుంటున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడు, నాగుల హరిప్రసాద్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మాటికి విద్రోహమే..

కేయూ గేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: తెలంగాణ విలీనం కాదు.. విమోచన కాదు.. ముమ్మాటికి విద్రోహమేనని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి అన్నారు. పీడీఎస్‌యూ కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆ ధ్వర్యంలో సెప్టెంబర్ 17న విద్రోహ దినంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణలో నిజంగా విద్రోహమే జరిగిందన్నారు. నాడు ప్రజలు నిజాం రాజరికానికి, జాగిర్దారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులతో కలిసి పోరాటాలు చేసి నిజాం సైన్యాన్ని తరిమికొట్టారని గుర్తుచేశారు. నేడు కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ వ్యాపారులకు అప్పగిస్తూ దేశసంపద మొత్తం దోచిపెడుతోందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేదిశగా అడుగులు వేస్తోందని, యూనివర్సిటీలకు వీసీలను నియమించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడమంటే ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు. పీడీఎస్‌యూ నాయకులు రాచకొండ రంజిత్, మర్రి మహేశ్, అర్జున్, జీవన్, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు గట్లకానిపర్తి విద్యార్థి ఎంపిక

విద్యార్థి వరుణ్

శాయంపేట, సెప్టెంబర్ 17: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని గట్లకానిపర్తి జడ్పీహెచ్‌ఎస్ తొమ్మిదో తరగతి విద్యార్థి వరుణ్ ఎంపికయ్యారు. హనుమకొండ జేఎన్‌ఎస్‌లో గతనెల 30న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో 60 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్‌లో ప్రతిభ చూపి రజత పతకాలు సాధించాడు. ఎనిమిదో తరగతి విద్యార్థి వీరేంద్ర అండర్-14 విభాగంలో 60 మీటర్ల పరుగుపందెంలో బంగారుపతకం సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు చెప్పారు. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈనెల 19, 20 తేదీల్లో జరిగే 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు విద్యార్థి వరుణ్ ఎంపికై పాల్గొనబోతున్నట్లు చెప్పారు.

ఓజోన్ పొర సంరక్షణకు పాటుపడాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్

పరకాల, సెప్టెంబర్ 17: ఓజోన్ పొర సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఓజోన్ ప్రాముఖ్యత, దాని సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశ్రామికీకరణ విషవాయువులు అధిక మోతాదులో పెరిగి ఓజోన్ పొర పలుచబడుతుందన్నారు. దీంతో సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాలు నేరుగా మనుషులపై పడి అనేక సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. అధ్యాపకులు విజయపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

హనుమకొండ, సెప్టెంబర్ 17: పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, సాయి, ప్రదీప్ పాల్గొన్నారు.

కేయూ లైబ్రరీ ఇన్‌చార్జిగా ప్రభాకర్

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ఇన్‌చార్జిగా పీఏ ఐజక్ ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మెంబర్ ప్రొఫెసర్ జి.షమిత, లైబ్రరీ అసిస్టెంట్ టి.జవీర్, లైబ్రరీ సిబ్బంది పాల్గొని ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న ప్రొఫెసర్ షమిత

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వేలేరు, సెప్టెంబర్ 17: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేకాధికారి మల్లయ్య సూచించారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పీచర గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం కోసం కృషి చేయాలని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మిప్రసన్న, ఏపీవో విజయ, పంచాయతీ సెక్రటరీ రాజిరెడ్డి పాల్గొన్నారు.

కేయూలో పీహెచ్‌డీ ఇంటర్వ్యూల కోసం నిరాహార దీక్ష

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: కేయూలో పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు నిర్వహించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్ రిజిస్ట్రార్ చాంబర్‌లో నిరాహార దీక్షకు దిగాడు. అనారోగ్యం, కుటుంబ సమస్యలతో పీహెచ్‌డీ ఇంటర్వ్యూకు హా జరుకాలేకపోయానని మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, వివిధ విభాగాల డీన్లు ఇంటర్వ్యూలకు హాజరుకాలేకపోయినవారికి మెరిట్ ఆధారంగా పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.



HILARIOUS RIOT
U/A
నేడే చూడండి
మత్తు వదలరా 2
RITESH RANA'S SEQUEL
MYTHRI MOVIE MAKERS
MYTHRI THEATRES
కిమ్మల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 35 - ఆర్‌టిసిక్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.015,6.15,9.15
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.40,6.30,9.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గచ్చిబౌలి - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR బకాష్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎ.ఎం - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పద్మనెక్లెస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్-గచ్చిబౌలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ASIAN ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ASIAN పీవీఆర్ ప్లాటినమ్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంకొమ్మెట్ - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్
Cinepolis మధు ఎ/సి - శాలిబండ
మూవీ టైమ్ మురాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మూవీ టైమ్ మురాజ్ సినిమాస్ - చందానగర్
మూవీ టైమ్ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
మూవీ టైమ్ లక్ష్మినరసింహ - మియాపూర్
మూవీ టైమ్ ట్రైమాల్ - సనత్‌నగర్
మూవీ టైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ASIAN పీవీఆర్ ప్లాటినమ్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంకొమ్మెట్ - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
అపర్ణ - నల్లగండ్ల
ఎం.జె.ఆర్ - నారపల్లి
షా ఎ/సి- చింతల్
GPR జిపిఆర్-కూకట్‌పల్లి
MULTIPLEX లక్ష్మీకళ - మూసాపేట్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
ప్రశాంత్ - సికింద్రాబాద్
శ్రీరాములు - మూసాపేట్
తారకరామ - కాచిగూడ
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
వెంకటరమణ కాంప్లెక్స్ - కాచిగూడ
రామకృష్ణ 70 - అబిడ్స్
విజేత ఎ/సి - బోరబండ
వైజయంతి ఎ/సి - నాచారం
హూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ 70 - అంబర్‌పేట
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
పంపూర్ణ - వనస్థలిపురం
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్
భుజంగ 70 - జీడిమెట్ల
స్వప్న ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్
సాయిరంగ ఎ/సి - మియాపూర్
సర్కి 70 ఎ/సి - అల్వాల్
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీలక్ష్మి ఎ/సి - కర్నన్‌ఘాట్
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శివశక్తి ఎ/సి - కాప్రా
వరంగల్ జిల్లా
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
పీవీఆర్ యస్ఆర్ - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
MYTHRI లక్ష్మీ - మహబూబాబాద్
కృష్ణ ఎ/సి - జనగాం
ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
పరమేశ్వర ఎ/సి - కొత్తగూడెం
ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
కరీంనగర్ జిల్లా
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్
అరవింద్ శ్రీనివాస - కరీంనగర్
ప్రతిమా - కరీంనగర్
పంచిత 70 ఎ/సి - పెద్దపల్లి
న్యూఅశోక ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్ల
నిజామాబాద్ జిల్లా
దేవి - నిజామాబాద్
ఏవిఆర్ వేణు - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - వనపర్తి
సినిమాహాస్ - గద్వాల్
పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్
పీవీఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
నిర్మల్ జిల్లా
వెంకటేశ్వర - కడెం
వసుంధర ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
పాత్రసారథి - కల్వకుర్తి
పల్లాంతక జిల్లా
వెంకటేశ్వర - నల్గొండ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
వెంకటేశ్వర - మంచిర్యాల
జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
మెదక్ జిల్లా
సాయిదత్త 70 ఎ/సి - మెదక్
ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి ఎ